ప్రజాశక్తి
బుధవారం 12 ఏప్రిల్ 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

'వెలిగొండ'పైనే ఆశలన్నీ.!

- నేడు మార్కాపురానికి సిఎం జగన్ రాక
- ప్యాకేజీల కోసం నిర్వాసితుల ఎదురుచూపులు
- ముఖ్యమంత్రి కీలక ప్రకటనలు చేస్తారనే ఆశాభావంతో నేతలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఏడాది సెప్టెంబరులో 'వెలిగొండ'ను ప్రారంభించాకే ఎన్నికలకు పోతామని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి గతంలో ప్రకటించారు. గడువు సమీపిస్తోంది. అయితే అందుకు అవసరమైన ప్రక్రియ చాలా జరగాల్సి ఉంది. నాలుగు నెలల్లో వెలిగొండ ప్రాజెక్టు కల సాకారం కావాలంటే ఈ కొద్ది సమయంలోనే ఎన్నో సవాళ్లను అధిగమించాల్సి ఉంది. ఆఘమేఘాలపై జరగాల్సినవి జరిగితేనే అనుకున్నది సాధ్యమవుతుందనే ఆశ ఉంది. అందుకు నిధుల కేటాయింపే కీలకం. నిర్వాసితుల ప్యాకేజీలకు నిధులు భారీగా కావాల్సి ఉంది. పునరావాసం పూర్తి కాలేదు. వన్‌టైం సెటిల్‌మెంటు పేరుతో నిర్వాసితులకు ▶ 2లో



పూలే ఆశయ సాధనకు కృషి

మంత్రి సురేష్

'వెలిగొండ'పైనే ఆశలన్నీ!

(మొదటిపేజీ తరువాయి)

ప్యాకేజీలు ఇచ్చి అక్కడ నుంచి తరలించాలనే ఆలోచన చేస్తున్నారు. ఏమి చేసినా, చేయాలనుకున్నా ముందు వారి అవసరాలు తీర్చితేనే కదులుతారు. ఇందులో సందేహం లేదు. 7 వేల మంది నిర్వాసితులు 12 గ్రామాలు ఖాళీ చేసి బయటకు రావాలి. అప్పుడే రిజర్వాయర్‌కు నీళ్లు చేరడానికి అవకాశం ఉంటుంది. ఈ తరుణంలో సిఎం జగన్ తొలిసారిగా ప్రాజెక్టు సమీపంలో ఉన్న మార్కాపురం పట్టణానికి వస్తున్నారు. ఈబీసీ నేస్తం కార్యక్రమాన్ని ఇక్కడ నుంచి ప్రారంభించనున్నారు. ఇందుకోసం పాలకపక్ష నేతలు అన్ని ఏర్పాట్లూ చేస్తున్నారు. మంత్రి ఆదిమూలపు సురేష్‌తో పాటు స్థానిక ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి సిఎం పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. పాతికవేల మంది పార్టీ అభిమానులను తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సిఎం సభకు ఈబీసీ నేస్తం లబ్ధిదారుల పేరుతో భారీగా మహిళలను తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇవన్నీ సాధారణంగా జరిగేవే.. ఇక ఈ ప్రాంతానికి అవసరమైన వెలుగొండ ప్రాజెక్టుపైనే సిఎం జగన్ కీలక ప్రకటన చేస్తారని ఎదురుచూస్తున్నారు. ఇప్పటివరకూ నిధులపైనే సందిగ్ధం నెలకొంది. ఈ ఏడాది బడ్జెట్‌లోనూ కేవలం రూ.101 కోట్లు కేటాయించారు. అందులో రూ.35 లక్షలు కరెంటు బిల్లులకే సరిపోతాయని సమాచారం. ఇప్పటికే చేసిన పనులు తాలూకు రూ.175 కోట్ల వరకూ కాంట్రాక్టర్లకు చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నట్లు చెబుతున్నారు. ప్రస్తుతం రెండో సొరంగాన్ని మొదటి సొరంగం నుంచి మూడు ప్రాంతాల్లో రంధ్రాలు వేసి పనులు చేస్తున్నారు. అన్ని పూర్తి కావాలంటే చాలా సమయం పడుతుంది. సొరంగం పనులు మాన్యువల్‌గా చేస్తున్నారు. మిషన్లతో సాధ్యం కావడం లేదు. ఎందుకంటే భూగర్భంలో ఎక్కడో 15 కిలోమీటర్ల దూరంలో అనుకున్నంత వేగంగా సాగే పనులు కాదు. అక్కడ తవ్విన మట్టిని డంపర్లతో బయటకు తెస్తున్నారు. గతంలో కన్వేయర్ బెల్టు ద్వారానే బయటకు తెచ్చారు. ఈ ప్రక్రియతో సాధ్యం కావడం లేదు. ఇక బయట పనుల్లో నిర్వాసితులకు ప్యాకేజీలే పెద్ద సవాలుగా మారింది. జాబితాలపైనే గందరగోళం కొనసాగు తోంది. 4500 మందినే ప్రస్తుతం ఆమోదించారు. ఇంకా 2500 దరఖాస్తులు విచారణ పేరుతో ఇంకా తేల్చలేదు. గతంలోనే 7200 మంది ఉన్నట్లు తేల్చారు. అర్హత కోసం నిర్వాసితులు అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. రేపు వీరందరికీ ప్యాకేజీలు ఇవ్వకుండా ఖాళీచేయించాలన్నా సాధ్యం కాదు. ఏదేమైనా వీటిపై త్వరగానే తేల్చాల్సి ఉంది. ప్యాకేజీల కోసం రూ.1200 కోట్లు కావాల్సి ఉంది. బడ్జెట్‌లో కేటాయించలేదు. మార్కాపురం సభలో సిఎం చేసే ప్రకటన 'వెలిగొండ'పైనే కీలకంగా ఉంటుందని భావిస్తున్నారు. ఈ ప్రాంతంలో వెలిగొండ తప్ప మరో కీలక ఎజెండా ఏమీ లేదు. దీని కోసమే ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. బడ్జెట్‌తో సంబంధం లేకుండా వెలిగొండ నిర్వాసితులకు ప్యాకేజీలు ఇస్తారా? అందుకు తగిన ప్రకటన చేస్తారా? లేదా? అన్నదీ తేలనుంది. ఇంకో కీలక ఎజెండా మార్కాపురం జిల్లాపైనా చర్చ సాగుతోంది. ఈ వ్యవహారంపై గతంలో ఆందోళనలు చేసినా పట్టించుకోవడం లేదు. మళ్లీ ఈ ఎజెండానూ మార్కాపురం జిల్లా సాధన సమితి పేరుతో తెరపైకి తెచ్చారు. వెలిగొండ, మార్కాపురం జిల్లా ఈ రెండు కీలకమైన ఎజెండాలుగా సిఎం పర్యటన నేపథ్యంలో ఉన్నాయి. ఇంకో అంశమేమిటంటే ఈ నెల 19 నుంచి ప్రతిపక్ష నేత చంద్రబాబు కూడా పశ్చిమాన మూడు నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. ఆయనకూ వెలిగొండ, మార్కాపురం జిల్లానే అస్త్రాలుగా కనిపిస్తున్నాయి. మార్కాపురం జిల్లాపై చంద్రబాబుతో ప్రకటన చేయించాలనే ఆలోచనలో స్థానిక టిడిపి నేతలున్నారు.వెలిగొండ కోసం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాదయాత్ర కొనసాగిస్తున్నారు. ఈ తరుణంలో సిఎం జగన్ పర్యటనపై పాలకపక్ష నేతలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.

అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ

ప్రజాశక్తి - సంతనూతలపాడు రూరల్

అంబేద్కర్ ఆశయాలకనుగుణంగానే సిపిఎ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నట్లు సంతనూతలపాడు ఎమ్మెల్యే టిజెఆర్. సుధాకర్ బాబు తెలిపారు. మండల పరిధిలోని పేర్నమిట్టలో అంబేద్కర్‌స్మృతి వనం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ స్మృతి వనం ఎంతో మహోన్నత ఆశయంతో నిర్వహిస్తున్న కార్యక్రమాలకు తన వంతు తోడ్పాటు ఎప్పుడూ ఉంటుందన్నారు. ఈ క్రమంలో తనవంతు సాయంగా రూ. 50,000 వేల ఇస్తామని ప్రకటించారు. వైసిపి మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ స్మృతి వనం పనులలో తన వంతు చేయూతనందిస్తామని తెలిపారు. తొలుత జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ స్మృతి వనం కన్వీనర్ డాక్టర్ నూకతోటి రవికుమార్, కార్పొరేషన్ కార్పొరేటర్లు తేళ్ల చంద్రశేఖర్, నూకతోటి మస్తానమ్మ, రాష్ట్ర కార్పొరేషన్ సభ్యులు నర్రా సురేష్ బాబు, విజయ్ కుమార్, వైసిపి నాయకులు కత్తినేని శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్‌పిటిసి వివరం గోవిందయ్య, అంబేద్కర్ స్మృతి వనం కో కన్వీనర్ కైలా రామకష్ణ, అధ్యక్షుడు నూకతోటి రామారావు, మహిళా న్యాయవాది తుళ్లూరు చంద్రకళ, కంకణాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

CHANGE OF NAME & DOB

I, KAREDDY NARAYANA REDDY S/O Venkata Reddy, Resident of Nallaguntla Village, Komarolu Mandal, Prakasam District, A.P. State do hereby state that I have changed my name Narayarana Reddy to Kareddy Narayana Reddy and my date of Birth as 03-01-1955 to 01-01-1946 and my wife name change as Ananthamma to Kareddy Ananthamma and her date of birth as 03-01-1961 to 01-01-1961 and my daugter-in-law K. Swaroopa Rani W/o K. Srinivasa Reddy, date of birth as 02-07-1989 to 02-07-1988 as per civil documents vide affidavit dated 06-04-2023 before sworn Advocate & Notary (A.P.)

దస్తావేజులు పోయినవి

నా కక్షిదారుడు అయిన గోపిదేశి వెంకటేశ్వర్లు గారి కుమారుడు వెంకట లక్ష్మీ నారాయణ యర్రగొండపాలెం నివాసి ఇచ్చిన సంజాయిషి మేరకు ఈ ప్రకటన చేయడం జరిగింది.

నా కక్షిదారుడైన యర్రగొండపాలెం నివాసి గోపిదేశి వెంకట లక్ష్మీనారాయణ యర్రగొండపాలెం నుండి తేది 06.04.2023న మార్కాపురంలో ఉన్న నా దగ్గరకు వచ్చుటకు యర్రగొండపాలెంలోని ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో బస్సు ఎక్కే సమయంలో అతని పేరు మీద గల దస్తావేజు నెంబర్ 7831/1983లో గుంటూరు ఆర్వో సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో రిజిస్టర్ కాబడిన ఒరిజినల్ దస్తావేజులు కిందపడి పోయినవి. చుట్టు పక్కల వెతికినా దొరకలేదు. సదరు దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింద తెలపబడిన అడ్రసుకు ఇవ్వవలసినదిగా కోరడమైనది.

డుమావత్ చిన్న హనుమానాయక్
అడ్వకేట్, మార్కాపురం
సెల్ నెంబర్ **9959309968**

దావా సమను
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
OS :18 /2023

Between:-
పాబోలు లక్ష్మి పార్వతి .....వాది
మరియు
మువ్వల సుబ్రమణ్యం .... ప్రతివాది
To
మువ్వల సుబ్రమణ్యం S/o లేటు ఆంజనేయులు
డోర్ నెం. 12.31. పర్చూరు, బాపట్ల జిల్లా.

పై నంబరు గల దావాను మీపై దాఖలు చేసి మీకు ఎన్ని మార్లు దావా సమన్లు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది. 17-04-2023 న ఉ. 10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారిద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపు కొనవలసినది. లేని ఎడల మీ పరోక్షమునందు విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది :17-04-2023

ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH. శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు.

దావా సమను
మహారాజ శ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
OS :256 /2022

Between:-
పాబోలు వెంకటేశ్వర్లు ....వాది
మరియు
మువ్వల సుబ్రమణ్యం ....ప్రతివాది
To
మువ్వల సుబ్రమణ్యం S/o లేటు ఆంజనేయులు.
డోర్ నెం 12-31, పర్చూరు, బాపట్ల జిల్లా.

పై నంబరు గల దావాను మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు దావాసమన్లు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది.17-04-2023 న ఉ.10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపు కొనవలసినది. లేని ఎడల మీ పరోక్షమునందు విచారించి తీర్మానించ బడును.

(కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది :17-04-2023

ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH. శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు.

దావా సమను
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
OS :19 /2023

Between:-
పాబోలు వెంకటేశ్వర్లు ...వాది
మరియు
మువ్వల సుబ్రమణ్యం ...ప్రతివాది
To
మువ్వల సుబ్రమణ్యం S/o లేటు ఆంజనేయులు
డోర్ నెంబర్ 12-31 పర్చూరు, బాపట్ల జిల్లా.

పై నంబరు గల దావాను మీపై దాఖలు చేసి మీకు ఎన్ని మార్లు దావా సమన్లు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది. 17-04-2023 న ఉ. 10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారిద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపు కొనవలసినది. లేని ఎడల మీ పరోక్షమునందు విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది :17-04-2023

ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH. శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు.

దావా సమను
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
OS : 288 /2022

Between:-
అడ్డగడ హరిబాబు ....వాది
మరియు
మువ్వల సుబ్రమణ్యం ...ప్రతివాది
To
మువ్వల సుబ్రమణ్యం S/O లేటు ఆంజనేయులు
డోర్ నెం. 12-31, పర్చూరు, బాపట్ల జిల్లా

పై నంబరు గల దావాను మీపై దాఖలు చేసి మీకు ఎన్ని మార్లు దావా సమన్లు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది. 17-04-2023న ఉ. 10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపు కొనవలసినది. లేని ఎడల మీ పరోక్షమునందు విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది :17-04-2023

ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH. శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు.

IA నోటీసు
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
IA : 626/2022
in
OS : 288/2022

Between:-
అడ్డగడ హరిబాబు ...పిటీషనరు
మరియు
మువ్వల సుబ్రమణ్యం ... రెస్పాండెంట్
To
మువ్వల సుబ్రమణ్యం S/O లేటు ఆంజనేయులు
డోర్ నెం. 12-31, పర్చూరు, బాపట్ల జిల్లా

పై నంబరు గల పిటిషనును మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది.17-04-2023 న ఉ.10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది . లేని ఎడల మీ పరోక్షమునందు విచారించి తీర్మానించ బడును.

(కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది :17-04-2023

ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH. శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు.

IA నోటీసు
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
IA :532/2022
in
OS :256 /2022

Between:-
పాబోలు వెంకటేశ్వర్లు ..పిటీషనరు
మరియు
మువ్వల సుబ్రమణ్యం ...రెస్పాండెంట్
To
మువ్వల సుబ్రమణ్యం S/O లేటు ఆంజనేయులు
డోర్ నెం. 12-31, పర్చూరు, బాపట్ల జిల్లా.

పై నంబరు గల పిటిషనును మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది.17-04-2023 న ఉ.10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది . లేని ఎడల మీ పరోక్షమునందు విచారించి తీర్మానించ బడును.

(కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది :17-04-2023

ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH. శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు.

మహారాజశ్రీ దరిశి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No. 906/22
in
O.S .No. 4/2003

1. దేవినేని నరసమ్మ Died her L.R.
2. కోటపాటి వెంకటేశ్వర్లు ....పిటీషనర్లు / వాదులు

and

1. కటికల నాగేశ్వరరావు వగైరా
....రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

రెస్పాండెంట్స్ ఆర్17,
టు,
కప్ప నాగమణి భర్త జనార్ధనరాజు, 40 సం॥లు,
హిందు, వ్యవసాయం,ఆర్/ఒ రామిరెడ్డిపేట,
నర్సారావుపేట (టౌన్, మండలం),
పల్నాడు జిల్లా.
ఆర్18, కె. వెంకటలక్ష్మి D/o. కందుకూరి
సుబ్బమ్మ , C/o. కప్ప నాగమణి,
36 సం॥లు, హిందు, వ్యవసాయం,
ఆర్/ఒ రామిరెడ్డిపేట, నర్సారావుపేట
(టౌన్, మండలం), పల్నాడు జిల్లా.

పై నెంబరు గల దావా నందు పిటీషనర్లు / వాదులు, రెస్పాండెంట్స్ మరియు ప్రతివాదుల పైన దావా దాఖలు చేసి దరిమిలా దావా పెండింగ్‌లో ఉండగా 5వ ప్రతివాది అయిన కందుకూరి సుబ్బమ్మ మరణించగా ఆమె వారసులుగా మిమ్ములను దావా నందు చేర్చుటకు గాను పిటీషనర్లు U/o 22 Rule 4 C.P.C.క్రింద పిటీషన్ దాఖలు చేసి అనేకమార్లు మీకు కోర్టు ద్వారా అనేక నోటీసులు పంపినప్పటికి మీరు తీసుకొన కుండా కాలయాపన చేయుచున్నందు వలన పేపరు ద్వారా నోటీసు జారీ చేసియున్నారు. కనుక మీరు పై కోర్టు వారి ఎదుట తేది 18-04-2023న స్వయం గాగానీ, వకీలు ద్వారాగానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలసినది. లేని యెడల మీ పరోక్షమందు కేసు విచారించి తీర్మానించబడునని ఖండితముగా తెలియ జేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది : 18-04-2023

ఇట్లు
కె.శ్రీనివాస్,
న్యాయవాది
మార్కాపురం, ప్రకాశం జిల్లా,
సెల్ : **6303654394**

IN THE COURT OF THE MACT CUM II ADDL.CHIEF JUDGE CITY CIVIL COURT
AT : : HYDERABAD
O.P.No. **2158** OF **2022**

BETWEEN :
Kotha Ramanamma and another.
...Petitioners.
AND
Mayillapalli Kasamma & others.
...Respondents.

To,
1. Mayillapalli Kasamma W/o Sreenivasulu, Age : Major, Owner of Bolero vehicle bearing No.AP-39-TH-0930, R/o: H.No. 8-21, Ganesh Nagar, Giddalur, Pakasam District, Andhra Pradesh - 523 357.
...Respondent no.1.
3. Mayillapalli Ashok S/o Sreenivasulu, Age : Major, Driver of Bolero vehicle bearing No. AP-39-TH-0930, R/o: H.No. 8-21, Ganesh Nagar, Giddalur, Pakasam District, Andhra Pradesh - 523 357.
...Respondent No.3.

Please take notice that the Petitioners have filed the above O.P. for compensation for the death of Kotha Venkateswarulu in a road accident caused by Your Bolero car bearing No.AP-39-TH-0930 on 17.09.2022. The said O.P. is posted to **03.06.2023** at **10.30** AM for your appearance and counter. Kindly make it convenient to be present on the said date before the Hon'ble Court by 10.30 AM in person or through your counsel. Hence this notice.

BY ORDER OF THE COURT
M. VIJAY REDDY
ADVOCATE
2-2-647/A/58, Saibabanagar, Shivam Road, Bagh Amberpet, Hyderabad.
Ph: **7673904549 9330489999**

ప్రజాశక్తి 3
బుధవారం 12 ఏప్రిల్ 2023

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరపాలక సంస్థలో పనిచేస్తున్న పారిశుధ్య, ఇంజినీరింగ్ విభాగం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కార్పొరేషన్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ పెండింగ్‌లోనున్న మార్చి నెల వేతనం, హెల్త్ అలవెన్స్ వెంటనే ఇవ్వాలన్నారు. కార్మికులకు ఉపయోగపడే పని ముట్లు నాణ్యమైనవి ఇవ్వాలని కోరారు. యూనియన్ నగర వర్కింగ్ సెక్రటరీ శ్రీరామ శ్రీనివాసరావు మాట్లాడుతూ దీర్ఘకాలికంగా కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఆ సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. 2019లో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఇంతవరకు నగరపాలక సంస్థలో ఉపాధి చూపించలేదన్నారు. ఆప్కాస్ వచ్చిన తరువాత చనిపోయిన కార్మికుల బదులు వారి కుటుంబసభ్యులకు ఉపాధి చూపించి ఆసరా కల్పించాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలు పెంచాలన్నారు. ప్రభుత్వం తాము అధికారంలోకి రాగానే ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ వీరాంజనేయులును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర కార్యదర్శి యు. రత్నకుమారి, నాయకులు బాలయ్య, రంతోటి శ్రీనివాసరావు పాల్గొన్నారు. **పొదిలి :** పారిశుధ్య కార్మికులకు హెల్త్ అలవెన్స్ అందజేయాలని సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.రమేష్ డిమాండ్ చేశారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మస్టర్ పాయింట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పొదిలి పంచాయతీ నుంచి నగర పంచాయతీగా మార్పు చెందినట్లు తెలిపారు. ఆ మేరకు కార్మికులకు తగిన సౌకర్యాలు, అలవెన్సులు కల్పించటం లేదన్నారు. కార్మికులకు 27 నెలులగా హెల్త్ అలవెన్స్ ఇవ్వలేదని తెలిపారు. దీంతో కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) పొదిలి నగర పంచాయతీ కమిటీ అధ్యక్షకార్యదర్శులు జి.నాగులు, డి.సుబ్బయ్య, నాయకులు కెవి.నరసింహం, బి.కోటేశ్వరావు, రాజయ్య, చంటి తదితరులు పాల్గొన్నారు

ఒంగోలులో ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

పొదిలిలో ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

మాట్లాడుతున్న ఎస్‌పి మల్లిక గర్గ్

సిఎం పర్యటనకు పటిష్ట బందోబస్తు : ఎస్‌పి

మార్కాపురం రూరల్ : నేడు సిఎం పర్యటన సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్‌పి మల్లిక గర్గ్ తెలిపారు. స్థానిక సౌజన్య కల్యాణ మండపంలో బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బందితో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ బందోబస్తు విధులలో పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బంది తమ కేటాయించిన ప్రాంతానికి నిర్ణీత సమాయానికి చేరుకోవాలన్నారు. హెలిప్యాడ్ నుంచి సభా వేదిక ప్రాంతం వరకూ పాయింట్లో ఉండే అధికారులు మరియు సిబ్బంది సిఎం కాన్వాయ్ వచ్చే సమయంలో అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. హెలిప్యాడ్, విఐపి రూట్ బందోబస్త్, సభా ప్రాంగణం, వేదిక, పార్కింగ్ ప్రదేశాలలో భద్రతాపరమైన అంశాలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అవసరమైన చోట్ల బారికేడ్లను ఏర్పాటు చేయాలన్నారు. సిబ్బంది ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా విధులు నిర్వర్తించాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎక్కడ అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ట్రాఫిక్ బందోబస్తులో ఉండే అధికారులు ట్రాఫిక్ నియంత్రణ, ట్రాఫిక్ మళ్లింపు సవ్యంగా జరిగేలా చూడాలన్నారు. సిఎం కాన్వాయ్ మార్గంలో ఏర్పాటు చేసిన బ్యారికేడ్ల వద్ద జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎవరైనా తమ విధులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

మార్కాపురాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

అన్ని అర్హతలు కలిగిని మార్కాపురాన్ని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని మార్కాపురం జిల్లా సాధన సమితి కోరింది. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలోమార్కాపురం జిల్లా సాధన సమితి నాయకులు మాట్లాడారు. శ్రీ పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు నిధుల మంజూరు నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. ఈ మేరకు మార్కాపురం పర్యటనకు వస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మార్కాపురం జిల్లా సాధన సమితి నాయకులు షేక్ సైదా,ఇమ్మడి కాశీనాథ్, అందె నాసరయ్య, డి.సోమయ్య, వి.సుదర్శన్, శాసనాల వీరబ్రహ్మం, సిరిగిరి శ్రీనివాసులు, షేక్ ఖాసిం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా సాధన సమితి నాయకులు

సభలో మాట్లాడుతున్న సభ్యులు

సమస్యలు పరిష్కారం కావడం లేదు

ప్రజాశక్తి-శింగరాయకొండ

సమావేశాల్లో సమస్యల గురించి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కావడం లేదదని ఎంపిటిసిలు ఆవేదన వ్యక్తం చేశారు. శింగరాయ కొండ మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి కట్ట శోభారాణి అధ్యక్షతన మంగళవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కనుమళ్ల సొసైటీ అధ్యక్షుడు మలినేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శింగరాయ కొండ నుంచి వచ్చే మురుగునీరు కనుమళ్ళ రోడ్డులో నిలిచిపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఈ విషయం గురించి సమావేశాల్లో అనేక సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇఒఆర్‌డి అంజలీదేవి మాట్లాడుతూ సర్వే కోసం రెవెన్యూ అధికారులకు తాము లేఖ రాసినట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో సర్వే చేయకపోవడం వల్లే ఆ సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. ఎంపిడిఒ జమిఉల్లా మాట్లా డుతూ మురుగునీటి సమస్యను తక్షణమే పరిష్క రించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కనుమళ్లలో అక్రమ కట్టడాలు కడుతున్నప్పటికీ పంచా యతీ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని సొసైటీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు ప్రశ్నించారు. జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ యన్నాబత్తిన అరుణ మాట్లాడుతూ ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు. శింగ రాయకొండ సర్పంచి తాటిపర్తి వనజ మాట్లాడుతూ నూతనంగా 40 విద్యుత్ స్తంభాలు కావాలని విద్యుత్ అధికారులకు లేఖ రాసినా మంజూరు చేయలేదని తెలిపారు. సమావేశంలో ఎంఇఒ బి.శివన్నారాయణ, డిప్యూటీ తహశీల్దారు తన్నీరు వెంకటేశ్వర్లు, డాక్టర్ చైతన్య కష్ణ, కోటా శ్రీహరి, కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

డాక్టర్ చీదెళ్లకు ప్రజాబంధు అవార్డు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంనకు చెందిన డాక్టర్ చీదెళ్ల నాగేశ్వరరావు ప్రజాబంధు అవార్డు అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని భద్రాచలంలో నిర్వహించిన ఒసి సంఘర్షణ సమితి 10వ వార్షికోత్సవ మహాసభలో సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సింగం సదాశివరెడ్డి చేతులు మీదుగా నాగేశ్వరావు సోమవారం అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షుడు జయంతి వెంకటేశ్వర్లు, తెలంగాణ రాష్ట్రం బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రామసజ్జల రవికుమార్ శర్మ, ప్రముఖ సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి, ప్రముఖ పారిశ్రామిక వేత్త దుర్గా ప్రసాద్, ప్రముఖ హైకోర్టు న్యాయవాది శ్రీదేవి పాల్గొన్నారు.

కార్ షాప్‌ను ప్రారంభిస్తున్న బాలినేని, బూచేపల్లి

సిటిజన్ కార్ షాప్ ప్రారంభం

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

నగరంలోని వెంకటేశ్వకాలనీ వద్ద ఉన్న వుడ్ కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సిటిజన్ కార్ షాప్‌ను మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, చీరాల ఎమ్మెల్యే కరణం బాలరాం కృష్ణమూర్తి, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఎఎంసి మాజీ చైర్మన్ అయినా బత్తిన ఘనశ్యాం తదితరులు పాల్గొన్నారు.

14న ఎమ్మెల్యే బాలినేని పర్యటన

ప్రజాశక్తి-చీమకుర్తి

మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఈనెల14న చీమకుర్తిలో పర్యటించనున్నట్లు దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడారు. చీమకుర్తి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు జిల్లా పరిషత్ నిధులతో సమకూర్చిన జనరేటర్‌ను బాలినేని ప్రారంభించనున్నటు తెలిపారు. అదేవిధంగా బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్చి, మున్సిపాలిటీ నిధులతో ఏర్పాటు చేసిన జిమ్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. అనంతరం తహశీల్దారు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసి అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాపట్ల ఎంపీ నందిగం సురేష్, ప్రకాశం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిపి యద్దనపూడి శ్రీను, జడ్‌పిటిసి వేమా శ్రీను, వైసిపి పట్టణ అధ్యక్షుడు కె.శేఖర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

రూ.10వేల నగదు అందజేత

ప్రజాశక్తి-మర్రిపూడి

వైఎస్ఆర్ బీమా పథకం పేదలకు వరమని మండల పరిధిలోని గంగపాలెం గ్రామ సర్పంచి కె భాస్కర్ తెలిపారు. గంగపాలెం గ్రామానికి చెందిన బోన చినకాశిరెడ్డి ఈనెల 8న అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి మట్టి ఖర్చుల నిమిత్తం ఆయన భార్య రాజ్యంకు రూ. 10 వేల నగదును సర్పంచ్ కె. భాస్కర్, వెల్ఫేర్ అసిస్టెంట్ బోయోజు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

కోటిరెడ్డికి మంత్రి సురేష్ నివాళి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పంచాయతీ పరిధిలోని పందివానిపల్లి గ్రామానికి చెందిన వైసిపి భవనం కోటిరెడ్డి (65) మంగళవారం మృతిచెందాడు. ఈ విషయం గురించి తెలుసుకున్న రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ భవనం కోటిరెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, ఎఎంసి మాజీ చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాషా, నాయకులు వెంకటేశ్వరరెడ్డి, రాములు నాయక్, దగ్గుల కాశిరెడ్డి, వివిధ గ్రామాల వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహనీయుడు పూలే: కలెక్టర్ విజయకృష్ణన్

తుళ్లూరు రైతులకు సంఘీభావం తెలుపుతున్న అద్దంకి ప్రజలు

తుళ్లూరు రైతులకు సంఘీభావం

ప్రజాశక్తి-అద్దంకి

అమరావతి కోసం భూములిచ్చిన రైతన్నల నిరాహార దీక్షలకు కళాకారులు సంఘీభావం తెలిపారు. తుళ్లూరులో కార్యక్రమ నిర్వహణకు నందమూరి కళాపరిషత్, అద్దంకి వారు అక్కడ తగు ఏర్పాట్లు చేశారు. అమరావతి రాజధాని కోసం భూములు ఇచ్చి ప్రస్తుత వైసిపి పాలనలో అనేక ఇబ్బందులు పడుతున్న రైతన్నలు దాదాపుగా 1200 రోజులకుపైగా నిరాహార దీక్షలు చేస్తున్న తుళ్లూరు రైతుల దీక్ష శిబిరం వద్ద మంగళవారం నందమూరి కల పరిషత్ ఆధ్వర్యంలో కళాకారుల పాటల ప్రదర్శనతో వారికి సంఘీభావం తెలియజేశారు. నందమూరి కళా పరిషత్ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే రైతన్న ఈ విధంగా 1200 రోజులకు పైగా అమరావతి అభివృద్ధికి తామిచ్చిన భూములకు న్యాయం చేయమని నిరాహారదీక్ష చేయడం ప్రజాస్వామ్యంలో ఇంతకంటే పాలకులు సిగ్గుపడాల్సిన విషయం మరొకటి ఉండదని అన్నారు. ఇన్ని రోజులు నిరాహార దీక్షలు రైతులు చేయటం ఎక్కడా జరిగి ఉండదని అన్నారు. త్వరలో రైతులే కాదు ప్రజలందరూ కూడా సరైన సమాధానం చెబుతారని త్రిమూర్తులు అన్నారు. దీక్ష శిబిరం సమన్వయ కమిటీ సభ్యుడు కాటా అప్పారావు మాట్లాడుతూ 1,211 రోజులుగా దీక్షలు చేస్తున్నామని, తమకు న్యాయం జరిగే వరకూ దీక్ష శిబిరాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. అద్దంకి నియోజకవర్గం నుంచి ఇక్కడికి విచ్చేసి కళాకారులు పాటల ప్రదర్శనతో సంఘీభావం తెలిపినందుకు కళాకారులకు, ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు. కళాకారులు గోవాడ శ్రీకాంత్, చేబ్రోలు వెంకటసుబ్బయ్యను దీక్షపరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో రావులపల్లి వెంకటరావు, పరిటాల పవన్ కుమార్, నిరాహార దీక్ష సమన్వయ కమిటీ సభ్యులతోపాటు దీక్షలో 200 మందికి పైగా రైతులు పాల్గొన్నారు.

సెయింట్ ఆన్స్ కాలేజీలో వేడుకలు

ప్రజాశక్తి-వేటపాలెం

సెయింట్ ఆన్స్ కాలేజ్ అఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, చీరాలలో ఎమర్జింగ్ బ్రాంచెస్ చదువుతున్న విద్యార్థులకు ఇన్సెప్ట్ 2.0 వేడుకలను నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు సంయుక్తంగా మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. బిటెక్ (ఎమర్జింగ్ బ్రాంచెస్) చదువుతున్న విద్యార్థులకు ఇన్సెప్ట్ 2.0 వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రధాన అధ్యాపకులు మోయిద వేణుగోపాలరావు తెలిపారు. ఈ సందర్భంగా లోటస్ పెటల్ ఫౌండేషన్ వారి రూ.9 లక్షల స్కాలర్‌షిప్ పొందిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ విభాగ విద్యార్థినులు జి ప్రవల్లిక, ఎస్ తారక నాగాంజలిలను ప్రత్యేకంగా అభినందించారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, సైబరీ సెక్యూరిటీ విభాగాధిపతి ఎస్ ఇంద్రనీల్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్ విభాగాధిపతి సి హరికిషన్, డేటా సైన్స్ విభాగాధిపతి కె సుబ్బారావు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎమర్జింగ్ బ్రాంచిల విద్యార్థులు ఆధునిక సబ్జెక్టులపై పట్టు సాధించి ఎక్కువ వార్షిక వేతనంతో ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

కిడ్నీ వ్యాధిగ్రస్తుడికి ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి-అద్దంకి

అద్దంకి మండలం గోవాడ గ్రామంలో గెల్లా ఏసు అనే వ్యక్తి కిడ్నీ వ్యాధి బారినపడడంతో అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ వారి నివాసానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏసు మాట్లాడుతూ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న తనకు ఏ చిన్నపాటి మందులు కొనాలన్నా, బిపి పరీక్షలు చేయించుకోవాలన్నా గతంలో 104 సంచార వాహనం క్రమం తప్పకుండా వచ్చి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకునేవారని, నేడు ఏ వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నా అద్దంకి వెళ్లి వ్యయ ప్రయాసలకోర్చి పరీక్షించుకునే దుస్థితి ఏర్పడిందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత రోగులకు నెలకు సరిపడా ఇవ్వాల్సిన మాత్రలు, మందులు అందించే ప్రక్రియను సజావుగా సాగేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

మహిళా సాధికారతకు బాటలు వేసిన గొప్ప మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే అని జిల్లా కలెక్టర్ కె విజయకృష్ణన్ అన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే 197వ జయంతి కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహం వద్ద జిల్లా బీసీ సంక్షేమ శాఖ నిర్వహించింది. మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి జిల్లా కలెక్టర్ పుష్పమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. బాలికల విద్యను జ్యోతిబాపూలే ఎంతో ప్రోత్సహించారని తెలిపారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని తమలాంటి మహిళలు ఎంతో మంది బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డీవో జి రవీందర్, బీసీ సంక్షేమశాఖ అధికారి కల్పన, తహసీల్దార్ సంధ్యారాణి, బీసీ సంఘాల నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, వి శ్రీనివాసరావు, సిహెచ్ సతీష్, రెడ్డి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఆదర్శం: ఎస్‌పి

జ్యోతిరావు పూలే జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పిలుపునిచ్చారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఆ మహనీయుని చిత్రపటానికి జిల్లా ఎస్పీ పూలమాల వేసి నివాళులు అర్పించారు. జ్యోతిరావు పూలేను నేటి యువత ఆదర్శంగా తీసుకొని ఆ మహనీయుని అడుగు జాడలలో నడిచి సమ సమాజ స్థాపనకు కృషి చేయాల న్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి మహేష్, అడ్మిన్ ఆర్ఐ ఎల్ మన్మథరావు, వెల్ఫేర్ ఆర్ఐ బి శ్రీకాంత్ నాయక్, డిపిఓ సిబ్బంది, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అద్దంకి: పట్టణంలోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి కార్యక్రమం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ మహాత్మా పూలే బడుగు, బలహీన వర్గాల ప్రజలలో ఆత్మస్థైర్యం కల్పించిన ధీరుడని కొనియాడారు. తన కోసం తాను జీవించకుండా, తాను పుట్టిన జాతి జనుల విముక్తి కోసం జీవించిన మహోన్నత వ్యక్తి అని పేర్కొన్నారు. పూలే జయంతి సందర్భంగా అయన ఆశయ సాధనకు ప్రతి పౌరుడు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.

బాపట్ల: పూలే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద చర్యలకు వ్యతిరేకంగా పోరాడాలని సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా బాపట్ల చిలు రోడ్డు సెంటర్లో పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టి కృష్ణమోహన్, నాయకులు తిరుమలరెడ్డి, నూతలపాటి కోటేశ్వరావు, కె శరత్, వై భాస్కరరావు, కె నాగేశ్వరరావు, సామెల్, ఆర్య, సుభాషిణి పాల్గొన్నారు.

కారంచేడు: మండలంలోని దగ్గుబాడు ప్రాథమిక పాఠశాలలో మహాత్మ జ్యోతిరావు పూలే జన్మదిన వేడుక మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గేరా రవీంద్రనాథ్ ఠాగూర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం జీవితాన్ని ధారబోసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు కె వీరాంజి, పంచాయతీ సెక్రటరీ కె జోష్ణ, గ్రామంలోని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

రేపల్లె: సమాజంలో అసమానతలపై పోరాటాల్లో అగ్రగణ్యుడు పూలే అని సీపీఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ అన్నారు. సామాజిక అసమానతలు ఛేదించిన మహామనిషి మహాత్మా జ్యోతిరావు పూలే 196వ జయంతిని రేపల్లె సీపీఎం కార్యాలయంలో ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి సీపీఎం, ప్రజా సంఘాల నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం, ప్రజాసంఘాలు నాయకులు కేవి లక్ష్మణరావు, జె ధర్మరాజు, కె వెంకటేశ్వరావు, వై నవీన్, డి శ్రీనువాసరావు, ఎల్ వెంకట్, కె వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ భారత్ పార్టీ ఆధ్వర్యంలో..

ఆధునిక భారతదేశానికి తొలి మహాత్ముడుగా బిరుదు పొందిన మహోన్నత వ్యక్తి జ్యోతిబాపూలే అని జై భీమ్ భారత్ పార్టీ బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ పెనుమాల సుబ్బారావు కొనియాడారు. మంగళవారం జై భీమ్ భారత్ పార్టీ కార్యాలయంలో పూలే 196వ జయంతి వేడుకలను నిర్వహించారు. రేపల్లె నియోజకవర్గం కన్వీనర్ న్యాయవాది ద్వారా రమేష్ రాంజీ మాట్లాడుతూ రేపల్లె పట్టణంలో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహ ఏర్పాటుకు అనుమతిని మంజూరు చేయాలని జై భీమ్ భారత్ పార్టీ తరపున రేపల్లె మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేశామని తెలిపారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షేక్ ఉస్మాన్, పార్టీ మండల కన్వీనర్ కర్ర బాబురావు, బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగ సంఘ నాయకులు నెరుసు వెంకటరావు, నాయుడు, కసుకుర్తి మల్లికార్జునరావు, కొమరబత్తిని జయప్రసాద్, హరిదాసు, నాగమల్లేశ్వరరావు, జాఫర్, రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సంతమాగులూరు: సమాజంలో అన్ని రకాలుగా అణచివేతకు గురైన దళిత, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి సాధికారత కల్పనకు కృషి చేసిన గొప్ప సంస్కర్త జ్యోతిరావు పూలే అని మండల విద్యాశాఖాధికారి వేమవరపు కోటేశ్వరరావు తెలిపారు. మంగళవారం మండలంలోని పుట్టావారిపాలెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో, కేవీపిఎస్ నాయకులు జువ్విగుంట శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ముందుగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి సన్నెబోయిన గురు యాదవ్, మాజీ ఎంపీపీ సన్నెబోయిన ఏడుకొండలు, బీసీ సంఘాల నాయకులు బండారు పుల్లారావు, జీవి కృష్ణారావు, డాక్టర్ మురళీధర్, పుచ్చకాయల నాగేశ్వరరావు, మేకల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల: మహిళా విద్య కోసం పోరాడిన మొదటి మేధావి మహాత్మ జ్యోతిరావు పూలే అని బాపట్ల ఎంపీపీ చిన్న పోతుల హరిబాబు అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాధాకృష్ణ, గ్రామీణ నీటి సరఫరా డిఇఇ శ్రీనివాస్, బాపట్ల డిఎల్‌పిఓ శరత్‌బాబు, ఏఈ మంజూర్ బాషా, ఏఓ రజని, గ్రామ పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో..

జనసేన పార్టీ ఆధ్వర్యంలో బాపట్ల జనసేన పార్టీ కార్యాలయలో జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి నామన వెంకట శివన్నారాయణ ఆధ్వర్యంలో మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మామిడాల రామాంజనేయులు, అరమళ్ల సుజిత్, గోగన ఆదిశేషు, ఇమడాబత్తుని సుధాకర్, ఇమ్మడిశెట్టి సురేష్, గంటా నాగ మల్లేశ్వరరావు, కోసన జగదీష్, మలిశెట్టి గోపి పాల్గొన్నారు.

ఇంకొల్లు రూరల్: మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఇంకొల్లు మండలంలో వాడవాడలా ఘనంగా జరుపుకున్నారు. తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు పి బ్రహ్మయ్య పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇంకొల్లులో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి సోషలిస్ట్ పార్టీ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా కన్వీనర్ బి లక్ష్మీనరసయ్య, జిల్లా కోకన్వీనర్ పి నాగి మాదిగ, బిఎస్‌పి పర్చూరు ఇన్‌చార్జి సిహెచ్ నగేష్ బాబు, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

పర్చూరు: సాంఘిక దురాచారాలను నిర్మూలించేందుకు జ్యోతిరావు పూలే చేసిన కృషి మరువరానిదని రాష్ట్ర బిసి సంఘం నాయకులు కోడూరి శేషబ్రహ్మాణ్యాచారి అన్నారు. పర్చూరు టిడిపి కార్యాలయంలో పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు షేక్ షంషుద్దీన్, మానం హరిబాబు, కె మోహన్‌రావు, పి సింగయ్య, ఎవి కృష్ణారావు, ఖాజావలి, రామకృష్ణ, మల్లికార్జునరావు, బాజి, బషీర్ పాల్గొన్నారు.

మేదరమెట్ల: మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతి మేదరమెట్లలోని యూటీఎఫ్ కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కార్మిక వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు ఎం ఆంజనేయులు మాట్లాడారు. ప్రజానాట్యమండలి నాయకులు బి దశరథ, ముస్లిం మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షులు సర్దార్ పఠాన్, ప్రజాసంఘాల నాయకులు వై రవీంద్ర, ఎం వీరాంజనేయులు, దార్ల కోటేశ్వరరావు, పి వీరయ్య, నలమాల ఆంజనేయులు, అల్లడి ఆంజనేయులు, వైకుంఠం, అన్నపూర్ణ, జయమ్మ పాల్గొన్నారు.

భట్టిప్రోలు: మహాత్మా జ్యోతిరావుపూలే జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి డివి లలితకుమారి, జెడ్పిటిసి టి ఉదయ్ భాస్కరి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపిటిసి కె పద్మావతి, ఏపిఎం శ్రీమన్నారాయణ, నాయకులు మల్లేశ్వరరావు, బాలాజీ, కార్యాలయ సిబ్బంది ఉన్నారు. అలాగే గ్రామ సర్పంచ్ దారా రవికిరణ్మయి పంచాయతీ కార్యాలయంలో పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు చెన్నయ్య, సిబ్బంది ఉన్నారు.

భట్టిప్రోలు(కొల్లూరు): కొల్లూరు ప్రజాసంఘాల కార్యాలయం లో మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బోనిగల సుబ్బారావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వివక్షను రూపుమాపేందుకు పూలే పోరాటాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు దివ్య, శోభన్, మస్తాన్‌రావు, ఇంజనీర్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

బల్లికురవ రూరల్: మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సిహెచ్ కృష్ణ, వైసిపి మండల కన్వీనర్ చింతల పేరయ్య, ఎఇ, సిబ్బంది పాల్గొన్నారు.

చీరాల: బలహీన వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసి ప్రజలందరి చేత మహోన్నత వ్యక్తిగా పిలువబడిన గొప్ప మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే అని బీసీ సేన రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూరగాని లక్ష్మి, నరసింహారావు దంపతులు అన్నారు. మంగళవారం జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా స్థానిక గడియార స్తంభం వద్ద ఉన్న పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన నాయకులు ముంతా సురేష్, సూరగాని పిచ్చయ్య, ధనుంజయ వీరబాబు, మంగమ్మ, కర్పూరపు రమేష్, సురగాని వసంతరావు, వై రామస్వామి, ఆర్ విఎన్ మల్లేశ్వరరావు, బివిఎస్ శివ నాగరాజు, ఎస్ నారాయణ పలువురు పాల్గొన్నారు.

కెవిపిఎస్ ఆధ్వర్యంలో..

ప్రజల చేత మహాత్మా అని పిలిపించుకున్న వ్యక్తి, దేశ మొట్టమొదటి ఉపాధ్యాయుడు, సామాజిక తాత్వికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని పలు సంఘాల నాయకులు అన్నారు. పూలే 166 జయంతి సందర్భంగా కేవిపిఎస్ ఆధ్వర్యంలో చీరాల గడియార స్తంభం వద్ద ఉన్న పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ నాయకులు లింగం జయరాజు మాట్లాడుతూ బలహీన వర్గాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎన్ బాబురావు, రజక వృత్తి సంఘం నాయకులు పి కొండయ్య పాల్గొని నివాళులర్పించారు.

జ్యోతి బాపూలేకు నివాళి అర్పిస్తున్న బాపట్ల కలెక్టర్ విజయకృష్ణన్, అమృతలూరులో పూలేకు నివాళి

ఈ ఏడాదైనా

'వెలిగొండ' పూర్తయ్యేనా.?

- అప్పట్లో ఏడాదిలో పూర్తి చేస్తామన్న సిఎం
- నాలుగేళ్లు దాటినా పట్టించుకోని వైనం

ప్రజాశక్తి-మార్కాపురం

'పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు' పశ్చిమ ప్రాంత ప్రజల ఆశా జ్యోతి. ఈ ప్రాజెక్టు వినియోగంలోకి రావడంతోనే ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతం సస్యశ్యామలం కానుంది. వెలిగొండ జలాలు అందని పక్షంలో ఈ ప్రాంతం ఎడారిగా మారే ప్రమాదం ఏర్పడింది. పాలకులు మారినా... వెలిగొండ ప్రాజెక్టు ఎన్ని కల వాగ్దానంగా మిగిలి పోతోంది. ఈ ప్రాంత రైతన్నలు మాత్రం సాగునీటి కష్టాలతో ఏటా నష్టాల్లో కూరుకుపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పశ్చిమ ప్రకాశంలో నిర్మాణ దశలో ఉన్న వెలిగొండ ప్రాజెక్టును అధికారంలోకి వచ్చిన ఏడాదిలో పూర్తి చేస్తామని గత ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ ప్రాంత ప్రజలు కూడా జగన్ మోహన్‌రెడ్డి ప్రాజెక్టు పూర్తి చేస్తారని నమ్మకం పెట్టుకున్నారు. దివంగత సిఎం డాక్టర్ రాజశేఖరరెడ్డి వెలిగొండ పనులను 70 శాతం పూర్తి చేసి.. శభాష్ అనిపించుకున్నారు. మిగిలిన పనులను రాజన్న బిడ్డగా సిఎం జగన్ పూర్తి చేస్తారని ఎంతో నమ్మకంతో గత ఎన్నికల్లో అండగా నిలిచారు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు కావచ్చింది. వెలిగొండ మాత్రం పూర్తి కాలేదు. కృష్ణా జలాలు పారనూ లేదు. రైతన్నలు కరవుతో కొట్టుమిట్టాడుతూనే ఉన్నారు. ఏటా నష్టాలతో అప్పులు ఊబిలో కూరుకుపోయారు. ఈ ప్రాంతంలో వెలిగొండ అందుబాటులోకి రాని ఫలితంగా ఎందరో రైతన్నలు ఆత్మహత్యలతో తనువు చాలించారు. పాలకుల్లో మాత్రం జాలి కనిపించడం లేదని రైతన్నలు వాపోతున్నారు.

పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి ఆదినుంచీ అడ్డంకులు తొలగడం లేదు. నాలుగేళ్ళలో పూర్తి కావాల్సిన ప్రాజె క్టు నిర్మాణం పాతికేళ్లు దాటినా నిర్మాణంలోనే ఉంది. రూ.3,500 కోట్లతో పూర్తి కావాల్సిన ప్రాజెక్టు కాస్తా... నిర్మాణ పనుల్లో జాప్యంతో ప్రతి ఏటా పెరుగుతున్న ధరలతో ప్రాజెక్టు అంచనా వ్యయం నాలుగింతలు పెరిగింది. అటవీ అనుమతులు రాక కొంత కాలం... సొరంగ మార్గాల నిర్మాణంలో తలెత్తిన సాంకేతిక లోపం మరింత జాప్యానికి కారణమైంది. వెరసి పాలకుల నిర్లక్ష్యం కారణంగా నేటికీ ప్రాజెక్టు పూర్తి కాలేదు. ఏడు ప్యాకేజిల్లో నిర్మాణం జరుగుతున్న వెలిగొండలో భాగమైన గొట్టిపడియ, సుంకేసుల, కాకర్ల డ్యామ్‌లు పూర్తయ్యాయి. గొట్టిపడియ కాలువ మాత్రమే పూర్తి స్థాయిలో నిర్మాణం జరిగింది. ప్రాజెక్టు కీలకమైన 7.0 మీటర్ల వ్యాసార్థం కలిగిన మొదటి సొరంగం పూర్తయింది. 9.2 మీటర్ల వ్యాసార్థం కలిగిన రెండో సొరంగం 18.8 కి.మీ దూరానికి బదులు 16 కిలో మీటర్ల వరకు పూర్తి చేయడం జరిగింది. ఈ సొరంగ మార్గాలు నల్లమల భూగర్భంలో నిర్మిస్తున్నారు.

ఈ ప్రాజెక్టు నీటి లభ్యత 43 టిఎంసిలు (శ.కో.ఘ.అ.) మాత్రమే. జలాశయ సామర్థ్యాన్ని మాత్రం 53.850 టిఎంసిల నిల్వతో నిర్మిస్తున్నారు. వెలుగొండలోని 43.50 టిఎంసిల నీటిని మాత్రమే వినియోగించుకోవాలి. ప్రాజెక్టులో 10 టిఎంసిల నీటినిల్వ ఎప్పటికీ ఉంచాల్సిందే కానీ... వినియోగించరాదు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల పరిధిలో 4.38 లక్షల ఎకరాలకు సాగునీరు, 15 లక్షల మందికి తాగునీటి అవసరాలు తీర్చాలనేది వెలిగొండ లక్ష్యం.

నిర్వాసితులను సాగనంపడమే కీలకం..

ఈ ప్రాజెక్టు కింద ముంపు గ్రామాలుగా మార్కాపురం మండలంలోని గొట్టిపడియ, అక్కచెరువు, పెద్దారవీడు మండలంలోని సుంకేసుల, కె నాగులవరం, కలనూతల, గుండంచెర్ల, కాటంరాజు తండా, అర్ధవీడు మండలంలోని లక్ష్మీపురంతో పాటు మరో రెండు గ్రామాలు ముంపుకు గురవుతున్నాయి. ఈ గ్రామాలన్నింటిలో ఏడువేల నిర్వాసిత కుటుంబాలు ఉన్నాయి. ఒక్కో నిర్వాసిత కుటుంబానికి రూ.12.5 లక్షల ప్యాకేజితో పాటు పునరావాస కాలనీలో ఐదు సెంట్ల విస్తీర్ణం కలిగిన ఇంటి పట్టా ఇచ్చేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పునరావాస కాలనీలో ఇడుపూరు-1, ఇడూపూరు-2, గోగులదిన్నె, తోకపల్లి, దేవరాజుగట్టు, కోమటికుంట, ఒందుట్ల వద్ద ఏర్పాటు చేశారు. మిగిలింది ప్యాకేజి ఇవ్వడమే తరువాయి. ప్యాకేజి ఇస్తే గ్రామాలు ఖాళీ చేసేందుకు నిర్వాసితులు సిద్ధంగా ఉన్నారు. సిఎం జగన్ మోహన్‌రెడ్డి చీమకుర్తి సభలో వెలిగొండపై సిఎం జగన్ గట్టి హామీ ఇచ్చినా... పని జరిగిందేమీ లేదు. మార్కాపురం వస్తున్న సందర్భంగా వెలిగొండపై ఎలా స్పందిస్తారా.? అని ఇక్కడి ప్రజలు, నిర్వాసితులు ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు.

కోవిడ్ వైద్య సేవలందించేందుకు సిద్ధం

- డాక్టర్ ఎం.భగవాన్ నాయక్ - మాక్ డ్రిల్‌లో పాల్గొన్న జిజిహెచ్ సూపరింటెండెంట్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కోవిడ్-19 వైరస్ వ్యాప్తి చెందితే ఎటువంటి పరిస్థితి తలెత్తినా అన్ని వేళలా వైద్యసేవలందించేందుకు అంకితభావం కలిగిన వైద్య బందం సిద్ధంగా ఉందని ఒంగోలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.భగవాన్‌నాయక్ తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు కోవిడ్ సన్నద్ధతలో భాగంగా మంగళవారం జిజిహెచ్‌లో నిర్వహించిన మాక్‌డ్రిల్‌లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, జిజిహెచ్ సిబ్బంది పాల్గొన్నారు. కోవిడ్ కేసులు అధికంగా నమోదయితే ఏ స్థాయిలో సన్నద్ధంగా ఉన్నామనే విషయమై మాక్ డ్రిల్ నిర్వహించి వివిధ విభాగాల పని తీరును పరిశీలించి.. తమ సన్నద్ధతపై నివేదిక అందచేస్తారు. ఇందులో భాగంగా జిజిహెచ్‌లోని మూడు ఆక్సిజన్ ప్లాంట్స్, బెడ్స్ లభ్యత, ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్ల వాటి పని తీరును పరిశీలించారు. జిజిహెచ్‌లో 240 వెంటిలేటర్స్, 100 తాత్కాలిక పడకలు, 3 ఐసియు వార్డ్స్, 3 ఆక్సిజన్ ప్లాంట్స్‌తో జిజిహెచ్‌లో 700 పడకలు సిద్ధంగా ఉన్నట్లు అంచనా వేశారు. ఈ మేరకు ఒకటి, రెండు కోవిడ్ అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎటువంటి పరిస్థితిని అయినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని జిజిహెచ్ సూపింటెండెంట్ డాక్టర్ భగవాన్‌నాయక్ తెలిపారు. మాక్‌డ్రిల్‌లో డి సిహెచ్‌ఎస్ డాక్టర్ సత్యనారాయణమూర్తి, ఇన్‌చార్జి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సురేష్, సిఎస్ ఆర్ఎంఒ డాక్టర్ చైతన్య పాల్గొన్నారు.

మాక్ డ్రిల్‌లో పాల్గొన్న జిజిహెచ్ సూపరింటెండెంట్ భగవాన్‌నాయక్

ప్రజాసంఘాల నేతలకు ముందస్తు నోటీసులు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

ఈబిసి నేస్తం పథకాన్ని రెండో విడత ప్రారంభించేందుకు మార్కాపురానికి సిఎం జగన్ మోహన్‌రెడ్డి రానున్న నేపథ్యంలో ప్రజాసంఘాల నేతలకు పోలీసులు ముందస్తు నోటీసులు ఇచ్చారు. మొత్తం పది మంది నాయకులకు నోటీసులిచ్చారు. పోలీసులు ముందస్తు నోటీసులు ఇవ్వడం దారుణమని సిపిఎం నాయకులు డి.సోమయ్య, బాలనాగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సమస్యలు వినకుండా ఉండేందుకే ప్రజా సంఘాల నాయకులకు ముందస్తు నోటీసులు ఇస్తున్నారని విమర్శించారు.

నోటీసు అందజేస్తున్న పోలీస్

పూలే స్ఫూర్తితో హక్కుల కోసం పోరాటం

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి-దర్శి

టిడిపి దర్శి నియోజక వర్గ మాజీ ఇన్‌ఛార్జి పమిడి రమేష్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక షిర్డి సాయిబాబా వృద్ధాశ్రమంలో వృద్ధులకు మంగళవారం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చిట్టే వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు యాదగిరి వాసు, నాయకులు కోటయ్య, సురేష్, శ్రీనాధ్, జూపల్లి కోటేశ్వరావు, బాలకృష్ణ, రంగారావు,రామకృష్ణ, వెంకటస్వామి పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జాతీయ బీజీ జేఏసీ అధ్యక్షుడు పోసాని శ్రీరాములు ఆధ్వర్యంలో ఆర్‌టిసి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్ మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ జేఏసీ అధ్యక్షుడు పోసాని శ్రీరాములు, ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్, నాయకులు జక్కి నాగసుబ్బారావు, గజ్జా వెంకటేశ్వర్లు, గురవయ్య, రామయ్య, సూర్య నారాయణ, బాదరయ్య, నాగరాజు, వెంకట నారాయణ,వెంకటస్వామి,వెంకటేశ్వర్లు,రోశయ్య పాల్గొన్నారు.

17 పొగాకు బేళ్లు తిరస్కరణ

మద్దిపాడు : మండల పరిధిలోని వెల్లంపల్లి పొగాకు వేలం కేంద్రానికి మంగళవారం మొత్తం 795 పొగాకు బేళ్ల అమ్మకానికి రాగా 778 బేళ్ల అమ్ముడు పోయాయి. వివిధ కారణగా చేత 17 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.200, అత్యల్ప ధర రూ.165, సరాసరి ధర రూ.189.19 పైసలు పలికినట్లు వేలం కేంద్రం నిర్వాహణాధికారి ఎ. శ్రీనివాస్ తెలిపారు. వేలంలో 10 కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థికి మంత్రి అభినందనలు

యర్రగొండపాలెం : యర్రగొండపాలెంలోని కష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న ఆముదం శశాంక్‌రెడ్డి అనే విద్యార్థి భారత దేశ ప్రత్యేకమైన క్షిపణి సంస్థ ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) వారు నిర్వహించిన పరీక్షలలో ప్రతిభ కనబరిచి యంగ్ సైంటిస్ట్‌గా ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఇస్రో సైంటిస్ట్‌గా ఎంపికైన ఆముదం శశాంక్‌రెడ్డిని మంగళవారం అభినందించారు. శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ కష్ణ, ఎస్ఐ జి.కోటయ్య, మదర్ థెరిస్సా నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్‌వెంకటేశ్వర్లు నాయక్, కృష్ణవేణి స్కూల్ ఉపాధ్యాయులు యలిశబాబు, రమేష్, షరీఫ్, రాజా, కోటేశ్వరరావు, రెహమాన్, రమణ సింగ్, పవన్, బుజ్జ, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యశాల సందర్శన

పెద్దదోర్నాల : కోవిడ్ నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు తెలిపారు. కోవిడ్ ముందస్తు జాగ్రత్తలో భాగంగా పెద్ద దోర్నాల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా హాస్పటల్ పరిసర ప్రాంతాలను, కోవిడ్‌కి సంబంధించిన పరికరాలను పరిశీలించారు. కోవిడ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు, సలహాలను వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారులు శ్రీనివాసులు, దోర్నాల వైద్యాధికారి డాక్టర్ రసూల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి పనులు పరిశీలన

మద్దిపాడు: ఉపాధి కూలీల హాజరు నమోదులో అవకతవకలకు పాల్పడిడే చర్యలు తప్పవని ఒంగోలు క్లస్టర్ ఏపీడీ పాలేటి వెంకటస్వామి హెచ్చరించారు. మండల పరిధిలోని సీతారామ పురం, నేలటూరు, పేద్దకొత్తపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధి పనులను మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వెంకటస్వామి కూలీలతో మాట్లాడారు. ఏప్రిల్ 1 నుంచి రాష్ట్ర ప్రభుత్వం కూలి రూ.15 పెంచి రూ.272 ఇస్తున్నట్లు తెలిపారు. కూలీలు కొలతల ప్రకారం పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ ధనుంజయ వర్మ, టిఎ సోము పాల్గొన్నారు.

పూలేకు ఘన నివాళి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తితో అందరికీ విద్య,సమాన హక్కుల కోసం పోరాడుదామని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. పూలే జయంతి సందర్భంగా ఒంగోలు చైతన్య కళాశాలలో విద్యార్థులతో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వినోద్ మాట్లాడుతూ పూలే సామాజిక తత్వవేత్తగా, ఉద్యమ కారుడుగా, సంఘ సేవకుడిగా, దేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా పేద, అణగారిన, అంటరాని ప్రజల హక్కుల కోసం తుది శ్వాస వరకు పోరాడారన్నారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్.బాబు మాట్లాడుతూ 1873 సెప్టెంబర్ 24న 'సత్యశోధక్ సమాజ్' స్థాపించి అనేక సేవలను అందించి పూలే మహాత్మునిగా ఘనతకెక్కారని తెలిపారు.

కెవిపిఎస్ ఆధ్వర్యంలో...

కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అత్తంటి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన పూలే జయంతి కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రఘురామ్ మాట్లాడుతూ దేశ మొదటి సామాజిక విప్లవకారుడు మహాత్మ పూలే ఈ దేశంలో ప్రారంభించిన సామాజిక యుద్ధం నేటికీ కొనసాగాల్సిన అవసరం, ఆవశ్యకత ఉందన్నారు ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి ఐద్వా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ నిమ్న జాతులను, శూద్రులను, బ్రాహ్మణీయ దోపిడీనుండి విముక్తులను గావించడం కోసం' సత్య శోదక్ సమాజాన్ని ఏర్పాటు చేసి బ్రిటీషు వారి హంటర్ కమిషన్ ముందు విద్యలో నిమ్న జాతుల వారికి రిజర్వేషన్లు కల్పించమని పోరాడిన మహనీయుడు పూలే అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వి.మోజేష్ ,కౌలు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి.బాలకోటయ్య, ఆదిలక్ష్మి, శ్రీకాంత్ పాల్గొన్నారు. **ఒంగోలు సబర్బన్ :** వైసిపి జిల్లా కార్యాలయంలో పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిప్రటానికి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, జడ్‌పి చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, నగర మేయర్ గంగాడ సుజాత, వైసిపి నాయకులు గోలి తిరుపతిరావు, కటారి శంకర్, కుప్పం ప్రసాద్, తమ్మినేని మాధవి పాల్గొన్నారు. **మద్దిపాడు :** మద్దిపాడులోని నటరాజ కళాకేంద్రం ఆవరణంలో జ్యోతిరావు పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్ర పటానికి నాయకులు పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు కనపర్తి సుబ్బారావు, విశ్రాంత ఉపాధ్యాయుడు డి.యలమంద, కాకుమాను సుబ్బారావు, జి. నరసింహారావు, గంటా కోటేశ్వరరావు, కడియాల ప్రసాద్ పాల్గొన్నారు. **యర్రగొండపాలెం :** టిడిపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు షేక్ మస్తాన్‌వలి ఆధ్వర్యంలో పూలే జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, టిడిపి నాయకులు చిట్టేల వెంగళరెడ్డి, గురిజేపల్లి జిలాని, షేక్ చిన్నవలి, షేక్ ఇస్మాయిల్, తోటా మహేష్ నాయడు, కంచర్ల సత్యనారాయణ నాయుడు, రవణమ్మ పాల్గొన్నారు. **వెలిగండ్ల :** మండల పరిషత్ కార్యాలయంలో పూలే చిత్ర పటానికి ఎంపిడిఒ సుకుమార్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సురేష్‌బాబు, వైసిపి యువజన విభాగం మండల అధ్యక్షులు తాతపూడి నాని, వైసిపి నాయకులు చిలకల నారాయణరెడ్డి పాల్గొన్నారు. **దర్శి :** ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ క్యాంపు వైసిపి బిసి, ఎస్‌సి, ఎస్‌టి నాయకులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో గోళ్లపాటి అచ్చయ్య, జగన్మోహన్‌రావు, యర్రయ్య, శ్రీనివాసరావు, సుబ్బారెడ్డి పాల్గొన్నారు. **తాళ్లూరు :** మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి తాటికొండ శ్రీనివాసరావు, జడ్‌పిటిసి మారం వెంకటరెడ్డి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపిలు ఇడమకంటి వెంకటేశ్వరరెడ్డి, ప్రియాంక నాగార్జునరెడ్డి, సచివాలయ కన్వీనర్ యాడిక శ్రీనివాసరెడ్డి, కోఆప్షన్ మెంబర్ కరిముల్లా, ఎంఇఒ సుబ్బయ్య, సర్పంచులు చార్లెస్ సర్జన్, వలి, వికాష్, విష్ణు పాల్గొన్నారు. **శింగరాయకొండ :** స్థానిక పిఎన్‌సిఎ కళాశాలలో జ్యోతిరావు పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ గీతారాణి, ప్రిన్సిపల్ డి. నాగేశ్వరరావు పాల్గొన్నారు. **చీమకుర్తి :** మహాత్మ పూలే ఆశయాలు అందరికీ అనుసరణీయమని దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి తెలిపారు. పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి వేమ శ్రీనివాసరావు, ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ చల్లా అంకులు, కౌన్సిలర్లు వేమన రమేష్, తప్పెట బాబూరావు, రాం బ్రహ్మం ఎల్లయ్య చంద్ర, కో ఆప్షన్ సభ్యుడు యస్‌ధాని, వైసిపి నాయకులు మన్నం శ్రీధర్, మంచ హరి కష్ణ, కె. శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. కులనిర్మూలన పోరాట సమితి ఆధ్వర్యంలో మహాత్మా పూలే జయంతి నిర్వహించారు. పోలీసుస్టేషన్ వద్ద ఉన్న పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కులనిర్మూలన పోరాట సమతి రాష్ట్ర సహాయ కార్యదర్శి దుడ్డు వెంకటరావు, కెఎన్‌పిఎస్ జిల్లా నాయకులు రాంబాబు, పోతురాజు, తిరుపతిరావు, శ్రీనివాసరావు, నరసింహారావు, బ్రహ్మయ్య, యలమంద, యాదవ రచయితల సంఘం నాయకులు పిన్నిక శ్రీను,మల్లికార్జున పాల్గొన్నారు. **కంభం రూరల్ :** పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం, బస్టాండు సెంటర్‌లో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిడిఒ నరసయ్య, ఎంపిపి వెంకట్రావు, దున్న యోబు, తురక వెంకట శేఖర్, పానుగంటి సాలెం రాజ్, జయరాజు, కాసిం, వేముల రాజు,మనోజ్‌పాల్గొన్నారు. **వెలిగండ్ల :** టిడిపి కార్యాలయంలో పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, మండల బిసి సెల్ అధ్యక్షుడు పిన్నిక బాలకోటయ్య, నాయకులు కొండు విజయభాస్కర్‌రెడ్డి, గోనా వెంగటయ్య, గోనా దేవా, కుమ్మరి కుంట ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు. **కొత్తపట్నం :** మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అల్లూరు ఎంపిటిసి శాంతారావు, విఆర్‌ఒలు నరేంద్ర, సుబ్బారావు, కో ఆప్షన్ మెంబర్‌బాజీ,జోసెఫ్, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు. **సంతనూతలపాడు రూరల్ :** టిడిపి కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలుల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మద్దినేని హరిబాబు, మాజీ సర్పంచి రంప తోటి అంకారావు టిడిపి గ్రామ అధ్యక్షుడు బొడ్డు శంకర్ మాజీ జడ్‌పిటిసి వివరం గోవిందయ్య, తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు మాధవీలత బాపట్లపార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నారాయణ స్వామి చౌదరి , టిడిపి ఎస్‌సి సెల్ మండల అధ్యక్షుడు కంకణాల గోపికష్ణ, ఐటిడిపి మండల అధ్యక్షుడు కొండలరావు పాల్గొన్నారు. **టంగుటూరు :** సామాజిక రుగ్మతలపై సమరం సాగించిన సమరయోధుడు మహాత్మ జ్యోతిబా పూలే అని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి తెలిపారు. కొండపి మండలం మిట్టపాలెంలో ఐద్వా ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబా పూలే జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల ఉపాధ్యక్షులు విశ్రాంత, ఎస్తేరమ్మ, విశ్రాంతం, సిఐటియు నాయకులు గడ్డం వందనం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అంగలకుర్తి చిన్న, బ్రహ్మయ్య, డివైఎఫ్ఐ నాయకులు గడ్డం సురేష్, ప్రమీల, విమల, సుజాత, వసంత పాల్గొన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు కార్యాలయం వద్ద ఉన్న పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కెజి. మస్తాన్, గుమ్మళ్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. వైసిపి కార్యాలయంలోపూలే జయంతి నిర్వహించారు. అనంతరం స్థానిక బొమ్మల సెంటర్ లో పూలే, అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు వైసిపి ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు, మండల జెసిఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, రాష్ట్ర ఎంబిసి కార్పొరేషన్ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, బీనీడి ఉదయ్ కుమార్ పాల్గొన్నారు. పిడిసిసి బ్యాంకు చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య ఆధ్వర్యంలో బస్‌స్టాప్ సెంటర్‌లోని మహాత్మ జ్యోతిబా పూలే, డాక్టర్ అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొట్లా రామారావు, మన్నం హరిబాబు, ఏకా ప్రభాకర్, దేవరపల్లి వరుణ్, బొడ్డు శ్రీనివాసరావు పాల్గొన్నారు. టిడిపి ఆధ్వర్యంలో బస్‌స్టాప్ సెంటర్‌లోని పూలే, అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మద్దిరాల మమత, టిడిపి మండల అధ్యక్షుడు కామని విజయ కుమార్, పట్టణ అధ్యక్షుడు కామని నాగశ్రీను, తెలుగు యువత అధ్యక్షుడు అబ్బూరి అభిషేక్ పాల్గొన్నారు.

ఒంగోలులో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బాలినేని, బూచేపల్లి

ఒంగోలులో నివాళులర్పిస్తున్న కెవిపిఎస్ నాయకులు

పూలే ఆశయ సాధనకు కృషి : మంత్రి

యర్రగొండపాలెం : పూలే ఆశయసాధన కోసం కృషి చేయాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. పూలే జయంతి సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ కలలు కన్న సమ సమాజ స్థాపనే ధ్యేయంగా మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనసాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, ఎఎంసి మాజీ చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, జడ్‌పిటిసి చేదూరి విజయభాస్కర్, జిల్లా కోఆప్షన్ మెంబర్ సయ్యద్ షాబీర్‌బాషా, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, సర్పంచి రామావత్ అరుణాబాయి, క్రీడా వికాస కేంద్రం అభివృద్ధి కమిటీ చైర్మన్ నర్రెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

చీమకుర్తిలో నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి

పెరిదేపిలో నివాళులర్పిస్తున్న ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి

డ్వాక్రా సంఘాల పేరుతో రూ.1.15 కోట్లు స్వాహా

బ్యాంక్ రుణాలు ఇప్పించి కాజేసిన వైనం ● రుణమాఫీ పేరుతో లూటీ

ప్రజాశక్తి-రేపల్లె

మహిళలకు ఆర్థిక సామాజిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ (మెప్మా) అక్రమాలకు అడ్డాగా మారింది. బాపట్ల జిల్లా, రేపల్లె పురపాలక సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న మెప్మాలో పనిచేస్తున్న యానిమేటర్లు స్వయం సహాయక సంఘాలను అడ్డుపెట్టుకుని రుణాల పేరుతో బ్యాంకులను బురిడీ కొట్టించారు. అందిన వివరాల ప్రకారం.. మెప్మాలో ఆర్పీలుగా పనిచేస్తున్న పట్టణంలోని 21వ వార్డుకు చెందిన ఇద్దరు మహిళలు, మరో మహిళ సహకారంతో 2019 ఏప్రిల్ 11కు ముందు ఉన్న గ్రూపులను టార్గెట్ చేసుకుని రుణమాఫీ వస్తుందని రుణాలు ఇప్పించారు. మరి కొంత మంది నిరక్షరాస్యులతో మాట్లాడి వారికి ప్రత్యేక పొదుపు సంఘాలు ఉన్నప్పటికీ, మీకు ఒక్కొక్కరికి రూ.5,000 రుణాలు ఇప్పిస్తామని, తిరిగి కట్టవలసిన అవసరం లేదని నమ్మబలికి, వారి గ్రూప్ పేరుతో రూ. 10 లక్షలు రుణాలు పొంది అనుకున్న ప్రకారం రూ.5 వేలు ఇచ్చి పంపారు. ఈ తతంగంలో మెప్మాలో పనిచేస్తున్న సిబ్బంది సహకారంతో పాటు బ్యాంక్ అధికారుల హస్తం కూడా ఉంది. గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో 11 గ్రూప్‌లకు కలిపి సుమారు కోటి 15 లక్షల రూపాయల లింకేజీ రుణాలు తీసుకున్నారు. ఇలాగే మరికొన్ని బ్యాంకులలో కూడా రుణాలు పొందారు. తిలా పాపం తలా పిడికెడు అన్న

జిడిసిసి బ్యాంకు

రీతిగా నిరక్షరాస్యులు అయిన గ్రూప్ మహిళలను ఏమరపాటుకు గురి చేసి ఒక్కొక్క గ్రూపుకి రూ.10 లక్షలు, కొన్ని గ్రూప్‌లకు రూ.20 లక్షలు, మరి కొన్ని గ్రూపులకు రూ.6 లక్షలు రుణాలు తీసుకున్నారు. తీసుకున్న రుణాలు చెల్లించకపోవటం ఎన్నిసార్లు ఆర్పీలకు ఫోన్ చేసినా స్పందించక పోవటంతో గ్రూపు సభ్యుకు నోటీసులు పంపటంలో అక్రమాలు వెలుగు చూశాయి. ఒకే మహిళా సంఘం పేరు జీడిసిసి బ్యాంకులోనూ, కెనరా బ్యాంకులోనూ ఉంది. ఒక బ్యాంకులో ఉన్న గ్రూపు మహిళల ఫోటోలకు, పేర్లు, చిరునామాలకు పొంతన లేకుండా ఉంది. నిజాంపట్నం, తాడేపల్లి, భీమవరం, అనకాపల్లి మరికొన్ని రూరల్ ప్రాంతాల చిరునామాలు, రేపల్లె పురపాలక సంఘంలో ఉన్న స్వయం సహాయక గ్రూపుల్లో ఉండటం విస్తుగొలుపుతోంది. ఉదాహరణకు జీడీసీసీ బ్యాంకు రేపల్లె శాఖలో రోషిణి, అప్సరా, అప్సని, షాహీన, బిస్మిల్లా, రామకృష్ణ, శ్రీనాగేశ్వరి, తేజ, జరీనా, ఫైజుల్లా, మహిళ పొదుపు సంఘాల పేర్లు ఉన్నాయి. కెనరా బ్యాంకులో తేజ స్వయం సహాయక సంఘానికి మూడు విడతల్లో ఆసరా పథకం కింద రూ.39,766 రుణమాఫీ డబ్బులు పడ్డాయి. అలాగే అప్సరాకు రూ.1,12,191, బిస్మిల్లా గ్రూపుకనకు రూ.1,20,500, రామకృష్ణ గ్రూపునకు రూ.1,67,943 రోషిణి గ్రూపునకు రూ.1,48,756 రుణమాఫీ ఆసరా పథకం కింద అందాయి. అయినా జీడీసీసీ బ్యాంకు సిబ్బంది మాత్రం తమకు ఏమీ తెలియదని, మెప్మా వారు అటెస్టెడ్ చేశారు కాబట్టి రుణాలు మంజూరు చేశామని తెలిపారు.

మెప్మా సీఎంఎం వివరణ

ఆర్పీలు అక్రమాలకు పాల్పడిన ఘటన వాస్తవమేనని సిఎంఎం వివరించారు. ఇప్పటికే ఇద్దరు ఆర్పీలను విధులకు దూరంగా ఉంచినట్లు తెలిపారు.

జీడీసీసీ బ్యాంకు మేనేజర్ వెంకటరమణ వివరణ

తప్పుడు పత్రాలతో ఆర్పీలు రుణాలు పొందిన మాట వాస్తవమేనని అన్నారు. రికవరీ చెయ్యకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మెప్మా సిబ్బంది రుణాలు పొందే వారి దరఖాస్తులు ఆన్‌లైన్ చేయకపోవటం వలన తప్పు జరిగిందని అన్నారు.

గుండెపోటుతో బస్సులో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-భట్టిప్రోలు

రేపల్లె నుంచి విజయవాడకు కరకట్ట ద్వారా వెళుతున్న ఆర్‌టిసి బస్సులో ప్రయాణిస్తున్న మందపాక హరనాథ్ బాబు(60) గుండెపోటుతో మృతి చెందారు. విజయవాడకు చెందిన ఈయన ఏపి 07జడ్ 0456 బస్సులో విజయవాడకు టికెట్ తీసుకున్నాడు. ఓలేరు సమీపంలోకి రాగానే వాంతులు చేసుకున్నాడు. పెదపులి వర్రు వచ్చేసరికి సీటులో నుంచి పక్కకు వాలిపోయాడు. దీనిని గమ నించిన డ్రైవర్ వెల్లటూరు రాగానే బస్సును ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువచ్చాడు. 108 వాహనం వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లుగా నిర్ధారించారు.

బస్సులో మృతిచెందిన హరనాథ్‌బాబు

'విద్యోన్నతి' స్కాలర్‌షిప్‌లకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-పంగులూరు

విద్యోన్నతి ఫౌండేషన్ ద్వారా పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన పరీక్షల్లో, స్కాలర్‌షిప్‌ల కోసం 15 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు విద్యోన్నతి ఫౌండేషన్ డైరెక్టర్ ధూళిపాళ్ల వీరనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఫిబ్రవరి 5వ తేదీన పంగులూరు, అద్దంకి, ఇంకొల్లు, మండలాల్లోని పదో తరగతి విద్యార్థులకు ఈ పరీక్షలు నిర్వహించినట్లు వీరనారాయణ తెలిపారు. ఒక్కో మండలానికి ఐదుగురు చొప్పున ఎంపిక చేశామని, వీరికి ఇంటర్మీడియట్ తత్సమానమైన చదువు కోసం స్కాలర్‌షిప్‌లు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల్లో అద్దంకి మండలానికి చెందిన ఎర్రగుంట్ల ప్రణీత్, చింతలపూడి రామ కీర్తన, టీవీఎస్ అశోక్, ఆరుద్ర లక్ష్మీ ప్రసన్న, సెనగ వెంకట జోష్ణ, ఇంకొల్లు మండలానికి చెందిన ఎస్‌కే సన, ఎస్‌కే ఆయేషా, తాటిపర్తి దీప్తి, గంజి పూజిత, అంక మ్మ, పి శైలజ, పంగులూరు మండలానికి చెందిన పి సాయిచరణ్, టి ధనుషారెడ్డి, ఆర్ మనస్విని, జి సృజన, నాయుడు మానస ఎంపికైనట్టు తెలిపారు.

వడదెబ్బ.. తస్మాత్ జాగ్రత్త

ప్రజాశక్తి-పంగులూరు: వేసవికాలం, ఎండలు మండుతుండటం వలన మండల ప్రజలు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ మల్లికార్జున్‌రావు, డాక్టర్ శివ చెన్నయ్య కోరారు. మండలంలోని తూర్పు కొప్పెరపాడు, చందలూరు గ్రామాల్లో వేసవికాలంలో ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి మంగళవారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇళ్ల నుంచి బయటకు వెళ్లవలసి వస్తే, గొడుగు తప్పనిసరిగా వేసుకొని వెళ్లాలని, పనికి వెళ్లేవారు తలకు టవల్ చుట్టుకుని వెళ్లాలని కోరారు. బండి మీద వెళ్లేవాళ్లు హెల్మెట్ తప్పకుండా పెట్టుకోవాలని, ఎండ తగలకుండా టోపీలు ధరించాలని అన్నారు. వెళ్లేటప్పుడు అందరూ వాటర్ బాటిల్స్‌ను తప్పనిసరిగా తీసుకొని, తరచూ మంచినీళ్లు తాగాలని, నీరసంగా ఉంటే, ఏఎన్ఎం దగ్గర ఓఆర్ఎస్ ప్యాకెట్లు తీసుకొని వాడాలన్నారు. పనులను ఉదయం 11 గంటలలోపు పూర్తి చేసుకోవాలని, సాయంత్రం నాలుగు గంటల తర్వాత వాతావరణం చల్లబడిన తర్వాత బయటకు రావాలన్నారు. కొబ్బరినీళ్లు, మజ్జిగ, ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకుంటూ ఉండాలని డాక్టర్ మల్లికార్జున రావు, శివ చెన్నయ్య కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు జానకి, లలిత, సిహెచ్‌ఓలు విష్ణువర్ధన్, వాణి, 104 సిబ్బంది వినీత్, ప్రతాప్, సతీష్ కుమార్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వడదెబ్బ గురించి ప్రచారం నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

దార్శనికుడు బాపనయ్య

ప్రజాశక్తి-అమృతలూరు

పేదలకు భూమి లేకుండా ఆత్మ గౌరవం రాదని నమ్మిన గొప్ప వ్యక్తి, దార్శనికుడు బాపనయ్య అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొనిగల అగస్టీన్ అన్నారు. శనివారం, అమతలూరు, మండలం, కూచిపూడిలో బాపనయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అగస్టీన్ మాట్లాడుతూ కృష్ణా జిల్లా నాగాయతిప్పలో దళిత కుటుంబంలో జన్మించారని, చిన్నతనంలోనే కుల వివక్షను ఎదుర్కొన్నాడని, కుల వివక్ష పోవాలంటే దళితులకు భూములు రావాలని చల్లపల్లి జమిందారుకు వ్యతిరేకంగా అలుపెరగని భూపోరాటాలు చేశారన్నారు. ప్రజల కోసం అనేక కష్టాలు పడ్డారని, జమిందారుకు వ్యతిరేకంగా మంగళపురం బంజరు భూముల పోరాటం సందర్భంగా లాఠీలతో కుళ్లబొడిచినా, గుర్రాలతో తొక్కించినా ఏనాడూ తాను ఎంచుకున్న పోరాట బాటను వీడలేదన్నారు. ఆయన అడుగు జాడలలో నడవడమే ఆయనకు మనమిచ్చే నివాళులన్నారు. ఈ కార్యక్రమంలో చావలి రమేష్, కూచిపూడి భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

బాపనయ్యకు నివాళి అర్పిస్తున్న దృశ్యం

'జగనన్నే మా భవిష్యత్తు'

ప్రజాశక్తి-పంగులూరు

సంక్షేమ పథకాలతో పేద ప్రజలను ఆదుకుంటూ, అనేక అభివద్ధి పథకాలు ద్వారా రాష్ట్ర ప్రజలను అభివృద్ధి చేస్తున్న, జగనన్నే మా భవిష్యత్తు అంటూ వైసీపీ నాయకులు మంగళవారం ముప్పవరం గ్రామంలో ఇంటింటికీ తిరిగారు. మా నమ్మకం జగనన్న, అంటూ ఇళ్లకు స్టిక్కర్లు అంటించారు. ఈ కార్యక్రమంలో ముప్పవరం గ్రామ సర్పంచ్ రైతు సాంబశివరావు, ఎంపీటీసీ పూసల గంగాధర్, వైసీపీ బాపట్ల జిల్లా సేవాదళ్ అధ్యక్షులు పులికం కోటిరెడ్డి, వైసీపీ నాయకులు శంకర్‌రెడ్డి, వైసీపీ రైతు సంఘం అధ్యక్షులు తోట రామాంజనేయులు, డీలర్ లక్ష్మీనారాయణ, వైసీపీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

రేపల్లె: రేపల్లె నియోజకవర్గంలో జగనన్న మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని మంగళవారం అయిదో రోజు జరిగింది. పట్టణం, పంచాయతీలలో సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు ప్రతి ఇంటినీ పలకరిస్తూ సంక్షేమ పథకాల ద్వారా అందిన లబ్ధిని వివరిస్తున్నారు. పట్టణంలోని 3వార్డుల్లో కౌన్సిలర్ చదలవాడ శ్రీనివాసరావు 22వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ టీకేవి గుప్త, మోర్లవారిపాలెంలో జడ్పీటీసీ బొర్రా లక్ష్మీ శ్రీనివాసరావు, తుమ్మలలో పార్టీ జిల్లా కార్యదర్శి గరికపాటి భానుకోటి, గ్రామాలలో సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు పథకాలను వివరించారు.

15లోపు అనాథ పిల్లలు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి-పర్చూరు: అనాథ పిల్లల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న మిషన్ వాత్సల్య పథకాన్ని ఉపయోగించుకోవాలని సిడిపిఒ జి సుభద్ర కోరారు. ఏడాది నుంచి 18 సంవత్సరాల వయసు కలిగిన అనాథ పిల్లలు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఈ నెల 15వ తేదీ లోపు పర్చూరులోని స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని కోరారు. అర్హులైన వారికి నెలకు రూ.4 వేల చొప్పున ఉపకార వేతనాలు అందజేస్తారని వివరించారు.

ఉరి వేసుకొని విద్యార్థిని ఆత్మహత్య

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

పూజిత (ఫైల్)

ఉరివేసుకొని ఓ విద్యార్థిని మంగళవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఏఎస్ఐ షేక్ సైదా కథనం ప్రకారం.. మార్టూరు సమీపంలోని డేగరముడి ఆదర్శ కాలనీలో నివాసం ఉండే ముక్తిపాటి అంకమ్మరావు, పుణ్యవతి దంపతుల రెండో కుమార్తె నాగపూజిత(15) మార్టూరులోని మద్ది సత్యనారాయణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. స్థానిక శ్రీ చైతన్య పాఠశాల సెంటర్‌లో పదో తరగతి పరీక్షలు రాస్తోంది. ఈ క్రమంలో మంగళవారం ఉదయం తండ్రి చిలకలూరిపేటలో తాను పనిచేసే కిరాణా షాపునకు విధుల కోసం వెళ్లిపోగా, తల్లి స్థానికంగా ఉన్న పొగాకు కంపెనీ పనికి వెళ్లిపోయింది. ఆ సమయంలో ఉదయం పాఠశాలకు వెళ్లవలసిన పూజిత ఇంటి తలుపులు దగ్గరకు వేసి ఉండటాన్ని గమనించిన సమీప బంధువు పూజితను కేక వేసి పిలవగా ఎటువంటి సమాధానం లేకపోవడంతో అనుమానం వచ్చి తలుపు తీసిచూడగా చీరతో ఉరి వేసుకొని వేలాడుతూ కనిపించింది. స్థానికుల సహకారంతో పూజితను కిందకు దించారు. 108 వాహనంలో మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. సమాచారం అందుకున్న మార్టూరు సీఐ షేక్ థెరిసా ఫిరోజ్ వైద్యశాలలో పూజిత మృతదేహాన్ని, అనంతరం ఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కన్నీటి పర్యంతమైన పాఠశాల విద్యార్థులు

ముందు రోజు వరకు తమతో కలిసి చదువుకున్న తోటి విద్యార్థిని పూజిత మృతి చెందిందన్న సమాచారం ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకున్న జడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థినులు ప్రభుత్వ వైద్యశాలకు పెద్దఎత్తున తరలివచ్చి కన్నీరు మున్నీరయ్యారు. చదువులో ప్రతిభ చాటే పూజిత మృతి చెందటం పట్ల ఉపాధ్యాయులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుడ్డు డేవిడ్, ఉపాధ్యాయులు తంగా శ్రీనివాసరావు, ధూళిపాళ్ల సుబ్బారావు, చట్టి శ్రీనివాసరావు వైద్యశాలలో పూజిత మృతదేహానికి నివాళులు అర్పించారు.

విద్యుత్ చౌర్యం నేరం

ప్రజాశక్తి-పంగులూరు: విద్యుత్ చౌర్యం నేరమని, ఎవరైనా అక్రమ విద్యుత్తును వాడితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, విజిలెన్స్ ఈఈ టి హైమావతి అన్నారు. మంగళవారం పంగులూరు మండలంలోని వివిధ గ్రామాల్లో, ఆమె అద్దంకి డివిజన్ ఈఈ మస్తాన్‌రావుతో కలిసి విద్యుత్ చౌర్యానికి పాల్పడే అక్రమదారులపై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో అనధికారికంగా విద్యుత్ వాడుతున్న ఒకరిపై, అనుమతి తీసుకున్న కేటగిరిలో కాకుండా, వేరే క్యాటగిరిలో విద్యుత్ వాడుతున్న ఎనిమిది మందిపై, అదనపు లోడును వాడుతున్న 83 మందిపై కేసులు నమోదు చేసినట్లు హైమావతి తెలిపారు. వీరి దగ్గర నుంచి 2 లక్షల 56 వేల రూపాయల అపరాధ రుసుమును కూడా చేసినట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో అద్దంకి, మార్టూరు, డిఈఈలు టి సత్యనారాయణ, గురవయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

రూ.6,82,200 అపరాధ రుసుము వసూలు

ప్రజాశక్తి-భట్టిప్రోలు(కొల్లూరు)

కొల్లూరు మండలం మంగళవారం విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు, ఆ శాఖ తెనాలి డివిజన్ ఆపరేషన్ సంయుక్తంగా నిర్వహించిన తనిఖీలలో రూ.6,82,200 లక్షల అపరాధ రుసుం వసూలు చేసినట్లు విద్యుత్ శాఖ తెనాలి డివిజన్ అధికారి వివి చిరంజీవి తెలిపారు. మండలంలో అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్న, మీటర్లు సక్రమంగా పని చేయకుండా విద్యుత్ వాడుకుంటున్న వారి నుంచి సమగ్రంగా విచారించి అపరాధ రుసుము వసూలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ మొత్తం 5,921 సర్వీసుల ద్వారా వసూలు చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కెవిఎల్ఎన్ మూర్తి, డిప్యూటీ ఇంజనీర్ రాజశేఖర్, కె సుధాకర్‌బాబు తదితరులు ఉన్నారు.

స్వాగతం... సుస్వాగతం..
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి
గౌ॥ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారు
వైఎస్ఆర్ ఇ.బి.సి. నేస్తం పథకాన్ని
రెండవ విడతగా ప్రారంభించేందుకు
నేడు మార్కాపురం పట్టణానికి
విచ్చేయుచున్న శుభ సందర్భంగా
స్వాగతం... సుస్వాగతం....
సిఎం శ్రీ జగన్‌మోహన్‌రెడ్డి గారు
పాల్గొనే సభలో లబ్ధిదారులు...
ప్రజలు విరివిగా పాల్గొని
జయప్రదం చేయాలని
డాక్టర్ చెప్పలి కనకదుర్గా
శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్
బిఎస్ గిరికుమార్
మునిపల్ కమీషనర్
షేక్ ఇస్మాయిల్
మునిపల్ వైస్ చైర్మన్
సిహెచ్ అంజమ్మ
2వ వైస్ చైర్మన్
సిహెచ్.బాలమురళీకృష్ణ
మునిపల్ చైర్మన్
మారంరెడ్డి పుష్పలత,
1వ వార్డు కౌన్సిలర్
అంబడిపూడి బాలచెన్నమ్మ,
3వ వార్డు కౌన్సిలర్
మంగమూరి శ్రీనివాసులు,
5వ వార్డు కౌన్సిలర్
కొత్త వెంకటకృష్ణారావు,
7వ వార్డు కౌన్సిలర్
దొడ్డా భాగ్యలక్ష్మి,
8వ వార్డు కౌన్సిలర్
మొఘల్ సిరాజ్‌తుల్లాబేగ్
9వ వార్డు కౌన్సిలర్
ఏలూరి జ్యోతి
10వ వార్డు కౌన్సిలర్
మల్లాపురం దేవకరుణమ్మ,
11వ వార్డు కౌన్సిలర్
షేక్ ఫాతిమా
12వ వార్డు కౌన్సిలర్
చాతరాజుపల్లి అంజమ్మ,
13వ వార్డు కౌన్సిలర్
బుర్రి యల్లమ్మ
14వ వార్డు కౌన్సిలర్
శ్రీరాం సుంకయ్య
15వ వార్డు కౌన్సిలర్
దారివేముల హర్షిత
16వ వార్డు కౌన్సిలర్
షేక్ ఇస్మాయిల్
17వ వార్డు కౌన్సిలర్
దూదేకుల కరిముల్లా,
18వ వార్డు కౌన్సిలర్
తరియాకుల రంగలక్ష్మమ్మ
19వ వార్డు కౌన్సిలర్
షేక్ సలీమ్
20వ వార్డు కౌన్సిలర్
షేక్ భాను,
21వ వార్డు కౌన్సిలర్
కొట్టే రామలక్ష్మమ్మ
22వ వార్డు కౌన్సిలర్
దూదేకుల ప్రసాద్,
23వ వార్డు కౌన్సిలర్
బుశ్శెట్టి నాగేశ్వరరావు,
24వ వార్డు కౌన్సిలర్
చాటకొండ చంద్రశేఖర్,
25వ వార్డు కౌన్సిలర్
కశ్శెట్టి నగేష్‌కుమార్,
27వ వార్డు కౌన్సిలర్
షేక్ కరీమున్,
28వ వార్డు కౌన్సిలర్
షేక్ కుర్షిద్‌బి,
29వ వార్డు కౌన్సిలర్
యమ్మని నాగ అరుణ,
30వ వార్డు కౌన్సిలర్
షేక్ నాసర్‌వలి,
31వ వార్డు కౌన్సిలర్
షేక్ చిన్న షెక్షావలి
32వ వార్డు కౌన్సిలర్
....కో ఆప్షన్ సభ్యులు....
అమీరుల్లాఖాన్
అబీదా
వనజాక్షి
పురపాలక సంఘం, మార్కాపురం, ప్రకాశం జిల్లా.